## 133వ అధ్యాయం

## ۱۳۳ ـ بابُ آدَابِ السَّلاَمِ

## సలాం నియమాలు

857. హ(జత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : వాహనం మీద వెళ్తున్న వ్యక్తి కాలి నడకన వెళ్ళేవ్యక్తికి సలాం చెయ్యాలి. అలాగే నడిచి వెళ్ళేవాడు కూర్చున్న వ్యక్తికి, తక్కువ మంది ఎక్కువ మందికి సలాం చెయ్యాలి.
*(బుఖారీ - ముస్లిం)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో అదనంగా "పిల్లలు పెద్దలకు సలాం చేయాలి" అని ఉంది.

٨٥٧ ـ عن أبي هريرةَ رضي الله عنه أن رسولَ اللهِ ﷺ قال: «يُسَلِّمُ الرَّاكبُ عَلَى المَاشي، والمَاشي عَلَى القَاعِدِ، وَالقَلِيلُ عَلَى الكَثيرِ» متفقٌ عليه. وفي روايةٍ للبخاري: «وَالصَّغِيرُ عَلَى الكَبِيرِ».

*(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)*

858. హ(జత్ అబూ ఉమామా సుదై బిన్ అజ్లాన్ బాహిలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ముందుగా సలాం చేసేవారు దేవుని దృష్టిలో ప్రజలందరిలోకెల్లా శ్రేష్ఠులు.

(అబూ దావూద్ దీనిని మంచి ఆధారాలతో వెలికితీశారు)

ఇమామ్ తిర్మిజీ కూడా ఈ హదీసుని అబూ ఉమామా (రజి) ఆధారంగా వెలికితీశారు. అందులో ఇలా ఉంది: "దైవప్రవక్తా! ఇద్దరు మనుషులు కలుసు

٨٥٨ ـ وعن أبي أُمَامَةَ صُدَيِّ بن عَجلانَ البَاهِلِيِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إنَّ أَوْلى النَّاسِ باللهِ مَنْ بَدَأَهم بالسَّلامِ». رواه أبو داود بإسنادٍ جيدٍ.

وروا‌ه الترمذي عن أبي أُمَامَةَ رضي الله عنه: قِيلَ: يا رسولَ اللهِ! الرَّجُلانِ يَلْتَقِيَانِ، أَيُّهُما يَبْدَأُ بِالسَّلَامِ؟ قال: «أَوْلاهُمَا بِاللهِ تعالى». قال الترمذي: هذا حديثٌ حسنٌ.

కున్నప్పుడు వారిలో ఎవరు ముందుగా సలాం చేయాలి?'' అని దైవప్రవక్త (సల్లం)ను ఎవరో అడిగారు. దానికాయన "వారిరువురిలో దైవానికి అత్యంత సన్నిహితులు సలాం చెయ్యాలి'' అని చెప్పారు. (తిర్మిజీ - హసన్)

*(సునసె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునసె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)*